# నిజాయితీ గల కట్టెలు కొట్టేవాడు

అనగనగా ఒక నిరుపేద కట్టెలు కొట్టేవాడు ఉండేవాడు. ఒకరోజు అతను ఒక నదీ తీరాన కట్టెలు కొడుతూ ఉండగా అతని గొడ్డలి నదిలో పడిపోయింది. ఆ నది చాలా లోతుగా ఉన్నది. అతను తన గొడ్డలి నీటిలో పడిపోయిందని దుఃఖించాడు.

అతని ఏడుపును విని, భూదేవి ప్రత్యక్షమైంది. ఎందుకు ఏడుస్తున్నావు? అని అడిగింది. అందుకు ఆ కట్టెలు కొట్టేవాడు జరిగిందతా చెప్పాడు.

భూదేవత వెంటనే నదిలోకి వెళ్ళి, ఒక బంగారు గొడ్డలితో బయటకు వచ్చింది. కానీ ఆ కట్టెలు కొట్టేవాడు ఆ గొడ్డలి తనది కాదని చెప్పాడు.

మళ్లీ భూదేవత నదిలోకి వెళ్లి, ఒక వెండి గొడ్డలితో బయటకు వచ్చింది. కానీ ఆ కట్టెలు కొట్టేవాడు అది కూడా  తనది కాదని చెప్పాడు.మళ్లీ భూదేవత నదిలోకి వెళ్లి, ఇనుప  గొడ్డలితో బయటకు వచ్చింది.

కట్టెలు కొట్టేవాడు చాలా సంతోషపడి, ఇదే నా గొడ్డలి అని అన్నాడు. భూదేవత అతని నిజాయితీకి మెచ్చి, ఆ మూడు గొడ్డళ్ళను అతనికి బహుమతిగా ఇచ్చింది.

ms badi.com

LIVEWORKSHEETS